భారత దేశ సర్వోన్నత న్యాయస్థానము
సివిల్ అప్పీలేట్ అధికారపరిధి
సివిల్అప్పీలు సంఖ్య: 764/2008

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము                                                                 అప్పీలుదారు(లు)

వర్సెస్
ఖాతూన్ బీ (మృతురాలు)–శాసనిక
ప్రతినిధిచే ప్రాతినిధ్యము వహించబడినది
మరియు ఇతరులు.                                                                 ప్రతివాదులు(లు)

**ఉత్తర్వు**

ఇరు పక్షాల గౌరవ న్యాయవాదుల వాదనలు విన్నాము.

1. లెటర్స్ పేటెంట్ అప్పీల్ సంఖ్య : 187/2002 నందు 10-02-2003వ తారీఖున హైదరాబాద్ నందలి హైకోర్టు ఆఫ్ జూడికేచర్ ఫర్ ఆంధ్రప్రదేశ్ (హైదరాబాద్ నందు గల హైకోర్టు ఆఫ్ జుడికేచర్ ఫర్ ది స్టేట్ ఆఫ్ తెలంగాణ మరియు ఫర్ ది స్టేట్ ఆఫ్ఆంధ్రప్రదేశ్ గా ఇప్పుడుతెలియవచ్చినది) యొక్క డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును ఈ అప్పీలు వ్యతిరేకిస్తున్నది. కంటెంప్ట్ కేసు సంఖ్య: 1050/1995లో ఉన్నత న్యాయస్థానము యొక్క సింగల్ జడ్జిచే ఇవ్వబడిన ఉత్తర్వును సవాలు చేస్తూ సదరు ఎల్.పి.ఏదాఖలైనది.

క్లుప్తంగా పేర్కొనవలెనచో , హైదరాబాద్ జిల్లాలో , గోల్కొండ మండలంలో , యూసుఫ్ గూడ గ్రామంలో 0.20 గుంటల విస్తీర్ణంలో గల స్థలమును స్వాధీన పరచుకొనుటకు రాష్ట్రఅధారిటీలకు వ్యతిరేకంగా నిర్దేశమును కోరుచూ డబ్ల్యు పి. సంఖ్య: 17134/1994 గల రిట్ పిటిషన్ ను ఉన్నత న్యాయస్థానములో ప్రతివాది దాఖలు చేసెను. ఆ రిట్ పిటిషన్ ఈ క్రింది నిబంధనతో పరిష్కరించబడినది : –

" ఈ పరిస్థితులలోప్రవేశ దశలోఇరుపక్షాల న్యాయవాదుల వాదనలు విన్న తరువాత కూడా,మరియువ్యయ ప్రయాసలతోకూడుకున్న దయినప్పటికీ,ఈ ఉత్తర్వు అందిన తేది నుండి ఆరు నెలలలోపల సానుకూలంగా భూసేకరణ చర్యలు ప్రారంభించవలసినదిగా మరియు అవసరమైన నోటిఫికేషన్ల ప్రచురణ మరియు అవార్డు విచారణ నిర్వహించిన తరువాత అవార్డు

ఆమోదించబడవలెనని నేను ప్రతివాదులను నిర్ధేశిస్తున్నాను. తదనుగుణంగా, ఈ రిట్ పిటిషన్ పరిష్కరించబడినది. ఖర్చులు లేవు".

రిట్ పిటిషనులో పేర్కొన్నట్లుగా వాస్తవితకు సంబంధించి డిపార్ట్మెంట్ చే ఏ కౌంటర్ అఫిడవిట్ దాఖలు కాకుండా ప్రవేశ దశలో ఈ రిట్ పిటిషన్ పరిష్కరించబడినదని గమనించవలెను.

ప్రతివాదులు ఈ విషయాన్ని రాష్ట్ర అధికారుల వద్ద అనుసరించుట వలనను మరియు సబ్–డివిజనల్ ఆఫీసర్ (భూమి) యొక్క అభ్యర్ధనను డెప్యూటి డైరెక్టర్ , సర్వే మరియు లాండ్ రికార్డ్స్ అంగీకరించుటకు నిరాకరించుట వలనను ,ప్రతివాదులు క ంటెంప్ట్ కేసు సంఖ్య: 1050/1995ను దాఖలు చేసిరి. ఈ క్రింది నిబంధనలతో సింగల్ జడ్జి ఆ కంటెంప్ట్ కేసును పరిష్కరించెను:

" ఈ పరిస్థితులలో , ఈ ఆర్డర్ కాపీ అందిన తారీఖు నుంచి రెండు నెలల లోపల 3వ ప్రతివాది 9-08-1995వ తారీఖున చేసిన అభ్యర్ధన ప్రకారము చేయవలసినదిగా 4వ ప్రతివాదికి చేసిన ఒక నిర్ధేశముతో ఈ కాంటె ంప్ట్ కేసునుపరిష్కరించడమైనది. 3వ ప్రతివాది కోరినట్లుగా సదరు ప్రణాళిక యొక్కధృవీకరణను 4వ ప్రతివాది స్వీకరించిన మీదట ,3వ ప్రతివాది భూ సేకరణచర్యలు ప్రారంభించవలెను మరియు దానిలో పేర్కొనబడిన పరిహారం చెల్లింపుతోసహా మొత్తం ప్రక్రియను సదరు ధృవీకరించబడిన ప్రణాళికను 4వ ప్రతివాదినుండి స్వీకరించిన తారీఖు నుండి మూడు నెలలలో పూర్తి చేయవలెను. తదనుగుణంగా కాంటె ంప్ట్ కేసు పరిష్కరించబడినది. "

అప్పీలుదారు ఈ విషయాన్ని ఎల్.పి.ఏ.సంఖ్య: 187/2002 ద్వారా డివిజన్ బెంచ్ ముందు దాఖలు చేసెను. ప్రకటితమైనంత మేరకు ఏదైనా వైవిధ్యం ఉన్నట్టుగా గుర్తిస్తే భూ సేకరణ చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకొనుట అనునది అధికారులకు బహిర్గతం అనే పరిశీలనతో,కంటెంప్ట్ కేసులో సింగిల్ జడ్జి ఇచ్చిన నిర్ధేశములను రద్దు చెయ్యకుండా , ఆ క ంటెంప్ట్కేసు డివిజన్ బెంచ్ చే పరిష్కరించబడినది. అంతేకాకుండా,ఆర్డర్ కాపీని అందుకొన్న తారీఖు నుంచి మూడు నెలలలోపల సంబంధిత అధికారులు ఈ మొత్తం అభ్యాసంను పూర్తి చేయవలెను.

ప్రస్తుత అప్పీలులో ఉన్న ఫిర్యాదు ఏమిటంటే లెటర్ పేటెంట్ అప్పీల్ పరిష్కరించబడిన తరువాత సమర్ధ అధికారి అనగా డెప్యూటి డైరెక్టర్ , సర్వే మరియు లాండ్ రికార్డ్స్ సంబంధిత భూమి యొక్క సర్వేను చేపట్టటానికి కారణం అయినారు. ఆ సర్వేలో ,ధృవీకరించబడిన పట్టణ సర్వే రికార్డు ప్రకారం పాత సర్వే సంఖ్య: 139 , దేని కొరకైతే ప్రతివాదులు రిట్ పిటిషనులో చేసిన క్లెయిముకు సంబంధించి, అది టి.ఎస్. సంఖ్య: 2 , ఎందులోనైతే 20 గుంటల వివాదాస్పద

స్థలమున్నదనిఆరోపించబడినదో, దానితో సహ–సంబంధమగుట లేదని వెల్లడయినది. ఈ సర్వే నివేదిక, డివిజన్ బెంచ్ చే జారీ చేయబడిన ఉత్తర్వు , ఏదైతే ఈ అప్పీలులో సవాలు చేయబడినదో , దాని తారీఖు తరువాత వెలువడినది. సవాలు చేయబడిన ఆదేశాలలో గమనించినట్లుగా నిర్ధేశములను జారీ చేయుటకు ముందు డివిజన్ బెంచ్ కానీ లేక సింగిల్ జడ్జి గాని సదరు రిపోర్ట్ వలన ప్రయోజనం పొందలేదు.

మా ఉద్దేశంలో , 28–11–1994వ తారీఖున రిట్ కోర్టు చే జారీ చేయబడిన ఎటువంటి నిర్ధేశమైనా భూమి యొక్క గుర్తింపుకు లోబడి రిట్ పిటిషనులో సూచించినట్లుగా , సమర్ధ అధారిటీచే ఒక పద్ధతి ప్రకారము సర్వే జరుపబడవలెను మరియు సదరు భూమి సముపార్జన తెలియచేసిన తరువాత మాత్రమే , సముపార్జన చర్యలు ప్రారంభించబడాలని డివిజన్ బెంచ్ సరిగ్గా గుర్తించినది. మరో మాటల్లోచెప్పాలంటే , సమర్ధ అధారిటిచే ఒక పద్ధతిలో భూమి సర్వే జరిపిన తరువాత , ప్రతివాదులు క్లెయిమ్ చేసినట్లుగా భూ సేకరణకు భూమి లేనట్లయితే , 28–11–1994వ తారీఖున రిట్ పిటిషనులో ఇచ్చిన ఆదేశమును పాటించేప్రశ్న అస్సలు తలెత్తదు.

దాని పర్యవసానంగా , రాష్ట్ర అధారిటీస్ కువ్యతిరేకంగా ధిక్కార చర్యను తీసుకోలేము. ముఖ్యంగా, ఉన్నత న్యాయస్థానము యొక్క సింగల్ జడ్జి రిట్ పిటిషన్ ను పరిష్కరించేటప్పుడుభూమి యొక్క స్థానము లేక పరిధికి సంబంధించి చివరకు రిట్ పిటిషనర్ చేసే క్లెయిములోని ఖచ్చితత్వాన్ని నిశ్చయించిన సందర్భం లేదు. సమ్మతించినట్లుగా , ఆ వాస్తవిక కారణం చేత సంబంధిత డిపార్టుమెంట్ యొక్క కౌంటర్ అఫిడఫిట్ కూడా లేకుండా రిట్ పిటిషన్ నిర్ణయించబడినది.ఇంతే కాకుండా, రిట్ పిటిషనర్ తన అసలు వైఖరిలో ప్రశ్నార్ధకమైన భూమి 0.20 గుంటలు , కాని కాంటెంప్ట్ కేసులో 0.25 గుంటలభూమికి సంబంధించి సింగల్ జడ్జిచే నిర్ధేశము ఇయ్యబడినది. మా ఉద్దేశంలో,డిప్యూటి డైరెక్టర్ తీసుకున్న వైఖరిని తన 25–03–2004వ తారీఖు నాటి అతని సమాచారం,అనుబంధం పి–7,ఏదైతే మొదటిసారిగా ప్రస్తుత అప్పీలులో రికార్డు అయినదో , దానిని సమర్ధించడానికి కంటెంప్ట్ కేసులోని సమర్ధ అధాకారిచే సమర్పించబోయే రికార్డ్స్ మరియు అఫిడవిట్స్ ను పరిగణనలోకి తీసుకున్న తరువాత , ఈ విషయాలన్నీ గౌరవ సింగల్ జడ్జిచే తాజాగా పరిగణించాల్సి ఉంటుంది.

డివిజన్ బెంచ్ యొక్క సవాలు చేసిన తీర్పును అలాగే క ంటెంప్ట్ కేసులో సింగల్ జడ్జి ఇచ్చిన తీర్పును కూడా తదనుగుణంగా , మేము రద్దు చేస్తున్నాము . మరియు దాని స్వంత యోగ్యత పైన మరియు చట్టప్రకారం క ంటెంప్ట్ కేసును పున: పరిశీలనకు ఇరు పక్షాలను హైకోర్టు యొక్క గౌరవ

సింగల్ జడ్జి వద్దకు పంపవలెను. క ంటెంప్ట్ కేసులో ఇరు పక్షాలకు ఉన్న అన్ని వివాదాలు తెరచి ఉంచబడినవి.

ఈ ఉత్తర్వు ప్రకారం క ంటెంప్ట్ కేసు , ఏదైతే సింగల్ జడ్జి యొక్క ఫైలుకు పునరుద్ధరింపబడినదో, దానిలోనికి ఇరు పక్షాలు మరిన్ని అఫిడవిట్స్ దాఖలు చెయ్యడానికి స్వేచ్ఛగలదని గమనించాల్సిన అవసరం లేదు.

సదరు నిబంధనలతో ఈ సివిల్ అప్పీలు పరిష్కరించబడినది.

ఏవైనా దరఖాస్తులు పెండింగులో ఉంటే , అవి కూడా పరిష్కరింపబడినట్టుగా నిలుస్తాయి.

............న్యాయమూర్తి
(ఏ.ఎమ్. ఖన్విల్కర్)

............న్యాయమూర్తి
(దినేష్ మహేశ్వరి)

న్యూఢిల్లీ,
జూలై 11, 2019.